వితంలో ఎన్నో సంఘటనలు. ఒక దానికి, మరొక దానికి సంబంధము న్నట్లే గోచరించదు. అయినా వాటిలో ఏదో ఒక సామాన్య లక్షణమో, అవి సంభ వించేక్రమంలో ఒక వైసిష్యమో, అథమం మన దృక్పథం తెలుసుకోనడానికి ఒక మార్గమో ఏదో ఒకటి గోచరించక మానదు. ఇదంతా జీవితంగురించి తెలుసుకోవాలన్న జిజ్ఞాసకలవారికి. నాకు మాత్రం-నా మన స్తత్వం విశదపరచడానికి ఒక చిన్న ఉప మానం చెబుతాను —

సేవ్‌మెంటుమీద శవం-అనాథ ప్రేత-ఆపాదమస్తకం ముసుగు. ప్రానికి ఉండవలసిన లక్షణాలన్నీ క్రమం తప్పకుండా ఉన్నాయి. వచ్చే పోయే ప్రతి బస్సుదగ్గరా ఒక పళ్ళెంతో, దైన్యం మూర్తీ భవించిన దృక్కులతో, కంఠం కంపించే స్వరాలతో అనాథశవం బాబూ, రే పెవరి కైనా ఈ గతి పట్టవచ్చు. ఏదో ఇంతా-తలా ఒకడబ్బు-మీకు తోచినంత-దహన సంస్కారానికి, అనిఅభ్యర్థిస్తూ ఒక పెద్దమనిషి లాంటి వ్యక్తి. చుట్టూ ఒకే రకానిక చెందిన-వర్ణించడానికి అలవికాని-వ్యక్తుల బృందం. అదే జాతిశవమో, ఏలింగా నికి చెందినదో తెలుసుకోకుండా అసలు అది ఎందుకు శవమైందో తెలుసుకోడానికి ఆధారం లేకుండా-దాని పుట్టుపూర్వో త్తరాలతో నిమిత్తం లేకుండా-డబ్బు-ఎంతైనా సరే-పారేయడానికి మనస్కరిం చదు. పోనీ ఇవ్వకుండా ఉందామంటే-ఏమో-రేపు ఎవరికైనా ఎలాంటిగతి పట్టవ చ్చునని ఆ వ్యక్తి బెదిరించాడాయె-నిఅ శంక.

శవంచుట్టూ మూగిన-ఆప్తబంధు వులు ఆకస్మికంగా కాళ్ళకు బుద్ధి చెబుతారు. అదేమిటో అర్థంకాదు. అం తలో ఒకపోలీసుసబ్ ఇన్‌స్పెక్టర్ కాబోలు-శవంకాళ్ళమీద బేతిబెత్తంతో ఒక సున్ని

తప్పైన దెబ్బ - అంతటితో సరి పెట్టక - 'లేరా, మిగిలింద తిరువ్వాతి చద్దువుగానలే' అని ఒక హెచ్చరిక. 'పోలీసు' అని ఒకరో కేక. ఆ కేకతో నాటకం ముగించవలసిన సమయం ఆసన్నమైనదని తెలుసుకున్న నటశిఖామణి - నిద్రలోంచి లేచిన శవం ఒక్క దులుపుతో - ముసుగుబట్ట పోనివ్వకుండా - పోలీసు అధికారి చేతుల్లో పడకుండా - మహా లాఘవతో ఒక్క పరుగు. అంతే. ప్రేక్షకుడైన ప్రతివాడు - జాలిపడినందుకు మనస్సులో తిట్టుకుంటూ - 'అందుకే నిజంగా చచ్చిపోయిన శవాల్ని తగులబెట్టడానికి కూడా ఎవ్వరూ కాని ఇవ్వరు' అని గట్టిగా పైకి అంటూ చల్లగా ఆ రంగంనుండి నిష్క్రమించడం.

అదిగో ఆ శవం మన సత్వం వంటిది నా తత్వంకూడా. చూద్దాం - ప్రపంచం ఎలా నడుస్తుందో - అని.

ఇంతకీ అసలు విషయం చెప్పకుండా శాఖా చంక్రమణం చేయడం భావ్యం కాదు. చదువుకున్నకొద్దీ, జీవితాన్ని చేసుకోవడానికి తగిన శక్తి సామర్థ్యాలు, విశాల హృదయము ఏర్పడి - ప్రపంచజ్ఞానం కూడా పెంపొందుతుందంటాడు మావాడు. ఈ మావాడు ప్రతివారికి ఉండే మావాడి వంట మావాడే. అది అవునో కాదో సిద్ధాంతీకరించి చెప్పడం - సాధ్యం కాదేమో కూడా - అనవసరం, ఒప్పదండుగ. ప్రతి నరమానవుడికీ ఒక సిద్ధాంతం - కొన్ని సందర్భాలలో పలువేల సిద్ధాంతాలు - ఆతనితో నే పుట్టి, పెరిగి, నరనరాలా వ్యాపించి, శల్యాల్లో జీర్ణించిపోయి - జీర్ణశల్యాల్లా ఉన్నాయి. అందువల్ల నీ నా సిద్ధాంతాలతో ఎవడికీ పనిలేదు.

ఈమధ్య - ఇటీవల - కొలదిరోజుల క్రితమే - బొత్తిగా మొన్న మొన్ననే - ఒక చిన్న వారపత్రిక ప్రారంభించి, సంపాదకుణ్ణి అవుదామనే సదభిప్రాయం కలిగింది. పూర్వంలా కాదు. ఇప్పుడు నాలుగణాల డబ్బులతో కావలసిన పేపరుకు దైనిక, వారం, పక్ష, మాసిక, ద్వైమాసిక, త్రైమాసిక, సాంవత్సరిక, శతవార్షిక పత్రికల్లో దేనికైనా ఇట్టే ప్రయాస లేకుండా సంపాదకుడు కావచ్చు.

ఒక శుభదినాన ఫలానా అధికారి దివ్య సముఖానికి విజయంచేసి, మన కులగోత్ర నామాదులతో, బిరుద సహస్రనామావళితో ఫలానా పత్రికకు సంపాదక, ప్రకాశక ఇత్యాదయః అని పదిమందికి వినిపించేలా ప్రకటించుకోవలసినదని ఒక శ్రీముఖం. ఆ శ్రీముఖం అందే సమయానికే నా ప్రారంభోత్సాహం సన్నగిల్లి, అడుగారి ఆవిరై అదృశ్యమైన పదవరోజు. అది పదకొండోరోజు అయినకావచ్చు. ఏదైనా గణిత శాస్త్రజ్ఞులు కాని వారికి ఒకటి, రెండు తేడా ఉన్నంతమాత్రం చేత బాధ లేదు.

అందువల్ల వెళ్ళాలనే కోరిక లేదు. వెళ్ళకపోతే - ఏమో - తిరిగి అదే సందేహం ఇంత అధికారమున్న కార్యాలయం - ఎందుకు రాలేదని కొరతవేస్తుందేమో అని భయం. చివరికి భయమే - మహామహానాయకుల ఉద్బోధలు పరిగణించకుండానే - నెగ్గింది. వెళ్ళాను.

అక్కడ పెద్దగుమాస్తా అనే అధికారి - ఆయనతో సవినయంగా సంగతి మనవి చేసుకున్నాను. ఆయన అంతా విని - చిరునవ్వు - ప్రాయశః నా మేధాశక్తికి సంతోషాశ్చర్యాలు కలిగి ఉండవచ్చు - పారేసి, "సంపాదకుడుగా 'బాజా భజంత్రీలతో' ప్రకటించుకుంటామని దరఖాస్తు పెట్టుకున్నవారు మీరే గనుక - మీ కవసరం లేకపోతే - మానేయవచ్చు. ఇంత శ్రమపడి ఎందుకు వచ్చారు?" అని ఒకలే నవ్వు. ఎదుటివాడికన్న ఎక్కువ తెలిసి ఉండి అది ఎంత నాసిరకం - ఉప్పు ఖరీదులాంటి విషయమైనా సరే - పొరపాటు చేశాడా, పప్పులో కాలువేశాడా - మనకు నవ్వు రావలిసిందే. తప్పదు. అది సహజం. ప్రకృతిసిద్ధం. మానవత్వం. చెప్పొద్దూ?

నాకూ నవ్వు వచ్చింది. నేను కూడా చదువుకున్నవాణ్ణే. కాదని అనవలసిన అవసరం మాత్రం ఎవరికి ఉంది? నాకీమాత్రం విషయం తట్టలేదేమా అని నవ్వువచ్చినమాట వాస్తవం.

ప్రపంచజ్ఞానం కూడా ఉండవచ్చు - చదువుకున్నంతమాత్రంచేత ప్రపంచజ్ఞానం ఉంటుందని కూడా చెప్పడం - ఆరోగ్యకరం కాదేమో.

అదో పట్టణమూ కాక, పల్లెటూరూ కాక మధ్యరకంగా - త్రిశంకు స్వర్గంలా - నేపాల్‌లా ఉండే ఊరు. అది కొంచెం పట్టణానికే దగ్గరగా ఉంటుంది. అదే మొదటిసారి అక్కడికి వెళ్ళడం.

హోటల్‌లో కాఫ్యాదులు సేవించి - ఇది కథల్లోమాత్రం అంతా విధిగా చేసే ఘనకార్యం - కార్డు ముక్కొకటి కొని, ఇంటికి ఉత్తరం వ్రాద్దామని బయలుదేరాను. అంతలో పెద్ద కలకలం. రోడ్డుమీద జనం ఎక్కడికక్కడికే చెల్లాచెదరయిపోయారు. సైకిళ్ళు వదిలిపెట్టి - కారుల్లో దూరి, తలుపులు బిడాయించుకుని - తెరచిఉన్న ప్రతి ఇంటి గుమ్మంలోను ప్రవేశించి, తలుపులు ఓరగా ఉంచి, నక్కినక్కి చూసేవారు - నిమిషమైనా కాలేదు. రోడ్డుమీద ఏకాకి - ఏకాకి? - నయ్యాను. చూద్దును కదా. దూరంగా ఆంబోతు ఒకటి రంకెలువేస్తూ పరుగెత్తుకుని వస్తోంది. ప్రతి గుమ్మంలోంచీ, కిటికీలోంచీ, కళ్ళున్న ప్రతివాడూ చూస్తున్నాడు. నా వెనకాలనుంచి ఎవరో పొలికేక - 'ప్రాణాలు దక్కించుకో' - అని. ఇది వీరత్వం చూపవలసిన సమయం - అవసరం కూడా లేదు - కాదనుకున్నాను - ఎదురుగా టెలిఫోన్ బూత్ - ఒక్క అంగ హనుమంతుడు సముద్రం దూకినట్లు వేసి లోపల తలుపు బిడాయించుకుని చూస్తున్నాను.

ఆ ఆబోతు మహా భీకరంగా ఉంది. నేనప్పుడే విడిచిపెట్టిన హోటల్ గుమ్మం దగ్గరకు పోయి - సైకిళ్ళన్నీ చిందర వందర చేసింది. ఎవరో ఆఫీసు బంట్రోతు విడిచిపెట్టిన ఉత్తరాల సంచి - సవిలాసంగా కొమ్ములకి గుచ్చుకుని - అలంకరించుకుంది.

అటూ ఇటూ చూసింది - పేవ్‌మెంట్ దుకాణదారుడు - హడావిడిలో పడవేసిన అరటిపళ్ళ అత్తం - రుచి చూసి - తినేసింది - హోటల్ గుమ్మంలోంచి బిగ్గరగా నేరోదన ధ్వనులవంటి శబ్దతరంగాలు - బహుశా యజమాని అయిఉంటాడు.

సరాసరి నేనున్న 'బూత్' దగ్గరకు వచ్చింది. అటూ ఇటూ చూసింది. తోక పైకెత్తింది. గాజు తలుపును నాకింది - తిన్నగా రోడ్డుమధ్యకు పోయి - హోటల్ వైపు తలపెట్టి - నిలబడి ఉంది.

దానికి వెనకగా - ఒక పెద్దమనిషి - గొడుగు - పైన ఎర్రగుడ్డ - తల వంచుకుని - రోడ్డుమీద వస్తున్నాడు.

నేనే కాదు - అక్కడి అశేషప్రాణికోటి - ప్రాణాయామం పట్టి ఫలితంకోసం నిరీక్షిస్తున్నాం.

ఆ పెద్దమనిషి ఆంబోతుని చూడలేదు. అది ఆయనను పసికట్టలేదు. తల వంచుకుని ఉన్నాడేమో. అడ్డంగాఉన్న ఆంబోతు వీపుకు కొట్టుకున్నాడు. మా ప్రాణాలు నిలువునా పైకెగిరిపోయాయి. అప్పుడు చూసినట్లున్నాడు - చేత్తో ఒక దెబ్బ కొట్టి 'ఫోఫో' అన్నాడు - అది చలించలేదు - కొంచెం చిరాకుతో - చేతిలో గొడుగు ముడిచి, దానితో ఆంబోతు పిర్రమీద ఒకటి ముట్టించి, మార్గమిదికాయా - రోడ్డు చూపించి అదిలించాడు - ఆంబోతు చల్లగా తల పక్కకి త్రిప్పి - ఆ పెద్దమనిషి చూపించిన మార్గాన్నే నెమ్మదిగా నడక ప్రారంభించింది. దాని

"బీదలపాట్లు"

(24-వ పేజీ తరువాయి)

పోవటం ఏమంత గొప్ప నేరం కాజాలదు. అయినప్పటికి పోలీసుఅధికారి కరుణాకరుణ్ని కన్నంలో పట్టుబడ్డ దొంగలాగా చూడటమేకాక కథానాయకుడు అతని బారినుండి తప్పించుకోవటానికి పారిపోయి పురుషోత్తము ఉనిపేరు మార్చుకుంటాడు. ఇది పూర్తిగా అనవసరకల్పన.

ఇటువంటి లోపాలున్నప్పటికీ "బీదలపాట్లు" చిత్రం చాలానింపుగా ఉన్నది. మామూలు తెలుగు చిత్రాలలోకంటె "కుప్ప" ఇందులో చాలా తక్కువ ఒకసన్నివేశంనంట వేరొకటి వేగంవచ్చేస్తుంది. అందుచేత చిత్రంనడకలో కుంటు లేదు.

నాగయ్య, లలిత, పద్మిని, రాజం మొదలైన కొద్దిమంది గొంతుకలుతప్ప మిగిలినవన్నీ "డబ్" చేసిన గొంతులే. డబింగ్ జరుగవలసినంత జయప్రదంగా జరుగలేదు. ఈ విషయం చిత్రనిర్మాతలు శ్రద్ధతీసుకున్నట్టయితే ఈ చిత్రం ఎన్నోరెట్లు రక్తిగా ఉండేది. డబింగ్‌లో జరుగవలసిన లోపాలన్నీ జరిగాయి. ఒకే కంఠస్వరం రెండుమూడు పాత్రలకు ఉపయోగించడం, కొన్ని పాత్రలకు ఉచితమైనటువంటి గొంతులు ఉండకపోవటం, సౌండ్ సరిగా "సింక్" కాకపోవడం. డబింగ్‌కు సరిఅయినవారిని ఏరుకుని తాపీగా పనిసాగించినట్లయితే ఈ లోపాలన్నీ సర్దుకుని ఉండేవే.

స్వయంగా సంభాషణలు చెప్పినవారిలో రాజం, లలితా, పద్మినీ కూడా చాలాయాస తెలుగు మాట్లాడారు. ఇటువంటి యాసహాస్యరసప్రధానపాత్రలకు నప్పుతుందిగాని గంభీరమైన కరుణామయ పాత్రలకు నప్పదు.

చిత్రంలో ఒకటిరెండు నాట్యాలు అనవసర మనిపించాయి గాని అకారణంగా పాటలు ప్రవేశపెట్టడం జరగలేదు. బలవంతాన తెచ్చిపెట్టిన హాస్యంకూడా ఇందులో లేదు.

నటనలో ఇంచుమించు అందరు బాగానే చేశారు. నాగయ్యనటన ప్రత్యేకించి చిత్రానికి జీవం పోసింది. మిగిలినవారిలో శామా, బాలయ్య, సీతారామన్ చక్కగా నటించారు. అంజల పాత్రను లలిత చాలాసమర్థతతో నిర్వహించింది,

డైరక్షను, ఫొటోగ్రఫీ, సౌండ్ రికార్డింగూ బాగానే ఉన్నాయి. మతగురువు సంభాషణలోనూ, ఇతరచోట్లా గాంభీర్యంకోసమో, ఉదాత్తతకోసమో గ్రాంధికం వాడారు. ఇది కేవలం అనవసరం. ఇటువంటిభ్రమ ఇటీవల ఎవరూ ప్రదర్శించటం లేదు. వ్యావహారికంలోరాని ఉదాత్తత గ్రాంధికంలో ఎన్నటికీరాదు. పాటలు సుమారుగా ఉన్నాయి.

మొత్తంమీద "బీదలపాట్లు" అందరూ ఆదరించదగిన చిత్రం.

వెనకాలే - వీపుమీద ఒకటి - నడ్డిమీద ఒకటి - వడ్డిస్తూ - ఆయన అలాగే పక్కసందులోకి దాన్ని తరిమివేసి, తన దారిని చక్కా పోయాడు. కథ కంచికి వెళ్ళకముందే నేను టెలిఫోన్ క్రియాస్కలోంచి బయట పడ్డాను.

ఆయన ఆ ఊరి హైస్కూలులో ప్రధానాధ్యాపకుడు - చదువుకోవడమే కాదు - చదువు చెప్పడం కూడా.

ఆ అంబోతంటే

ఆ ఊరిలో సింహస్వప్నం. ★

పక్షుల భాష

(43 వ పేజీ తరువాయి)

"ఆఁ అతని కుడిభుజంమీద పెద్ద పుట్టుమచ్చ వున్నది." అన్నదామె.

మదనుడు చొక్కా తీసి కుడిభుజం చూపించాడు. దానిమీద పెద్ద పుట్టుమచ్చ వున్నది.

తల్లి సంతోషంతో, "నువ్వేనా మదనా! బతికున్నావా తండ్రీ!" అని కొడుకుని కావిలించుకు ఏడ్చింది.

మదనుడు తన తండ్రి చేసిన మోసాన్ని క్షమించాడు.

"చూశావా? ఆనాడు ఆ ఓడలో పక్షులు చెప్పిన జోస్యం నిజమైంది. నేను రాజునయ్యాను. నాదగ్గిర నువ్వు నౌకరుగా పని చేశావు." అన్నాడు మదనుడు. తండ్రి సిగ్గుతో తలవంచుకున్నాడు.

మదనుడు అదివరకే తనను కాపాడిన బెస్తదంపతులను తల్లిదండ్రులుగా పూజిస్తూ దగ్గర వుంచుకున్నాడు. ఇప్పుడు అసలు తల్లిదండ్రులను కూడా తనవద్దనే వుంచుకుని సుఖంగా రాజ్యంచేస్తున్నాడు.

తమాషాప్రశ్నల జవాబులు

(1) 6 వీసెలు తూగగా మిగిలిన తూకం పెట్టెబరువులో సగం వున్నది. అనగా మరొక 6 వీసె లున్నదన్నమాట. కనుక మొత్తం బరువు 12 వీసెలు.

(2) నేను పావుగంటలోను మైలుదూరం నడిచి బండిని కలుసుకున్నాను; అంటే ఆ పావుగంటలోను బండి ఫర్లాంగుతక్కువ మైలుదూరం నడిచింది. గంటలో 4 ఫర్లాంగులు తక్కువ 4 మైళ్లు నడుస్తుంది. కనుక బండివేగం $3\frac{1}{2}$ మైళ్లు.

(3) 4 గుడ్లు. ఒక కోడిపెట్ట $1\frac{1}{2}$ రోజుల్లో ఒక గుడ్డు పెడుతుంది. 3 రోజుల్లో రెండు గుడ్లు' 6 రోజుల్లో 4 గుడ్లు పెడుతుంది.

శ్రీ మద్భగవద్గీత
వ్యాఖ్యాత: శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు
పంచమ ముద్రణము : వెల రూ 4-0-0
(ప్యాకింగు, పోస్టేజి రూ 0-9-0)
ఆంధ్రగ్రంథమాల.

గనోక్వేల్
అన్ని సెగలకు గంటలలో గుణము
ఈశ్వర ఫార్మశీ, రాజమండ్రి.